మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి | సోమవారం | 07-07-2025 | సంపుటి : 14 | సంచిక :31 | పేజీలు :8 | వెల : 3 రూ

RangaReddy | Monday | 07-07-2025 | Volume :14 | Issue:31 | Pages:8 | Cost 3/-



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


# తెలంగాణ పథకాలు

## ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్



ఖమ్మం, జులై 06: ప్రజల అవసరాలను తీర్చడవే కాకుండా.. వారికి జవాబుదారీగా తమ ప్రభుత్వం ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు రాదని వివిధ పార్టీల నేతలు గతంలో అన్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవన్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ అందించేందుకు రూ. 17,500 కోట్లను ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మిగిలే నగదు.. పిల్లల చదువు కోసం వినియోగించుకో వచ్చని మహిళలకు సూచించారు. ఆ మొత్తం నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాయని వివరించారు. పిల్లల భవిష్యత్ ప్రభుత్వం బాధ్యత అని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని.. అవి వచ్చే ఏడాదికి పూర్తవుతాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళ పాలనలో ఇళ్లు ఇవ్వలేక పోయిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇళ్ళు ఇస్తామని ఆ నాడు చట్ట సభలో ప్రకటించామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అధికారులు సమన్వయంతో ఇళ్లు నిర్మించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షలు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇళ్ళు ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 4, 50, 000 ఇళ్లు ఇస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదని విమర్శించారు. నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలన్నదే తమ లక్ష్యమన్నారు. ఏకాదశి రోజున పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. మీ ఓటు వృధా కానివ్వనని గతంలో తాను మాటిచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక మంత్రిగా ఉండి.. ప్రతి రూపాయి పోగేసి పేదలకు ఎలా పంచాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి 12 లక్షల కుటుంబాలు ఉంటే.. రేషన్ కార్డులున్న 95 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. రూ.13,500 కోట్లు సన్న బియ్యం కోసం కేటాయించామని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని వివరించారు. రూ. 21,500 కోట్ల నగదును మహిళలకు వడ్డీ లేని రుణాలుగా అందిచామని వివరించారు. గత ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు సైతం ఇవ్వలేదన్నారు. రూ. 6 వేల కోట్ల నగదును మహిళల ఉచిత బస్సు ప్రయాణం కింద ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరక ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రూ. 21 వేల కోట్ల మేర నగదును మూడు నెలల్లోనే రుణ మాఫీ చేసిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చిన చరిత్ర తమ ప్రభుత్వానిదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని.. ఇంకా 30 వేల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ధనిక రాష్ట్రంలో ప్రస్తుతం తాము అమలు చేస్తున్న పథకాలను ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ఆ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే తమ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# రేషన్ పంపిణీలో

## కొత్త టెక్నాలజీ..





ఒకప్పుడు రేషన్ ఎలా తీసుకునే వాళ్లం, రేషన్ షాప్‌కు వెళ్లి మన దగ్గర ఉన్నరేషన్ కార్డుతో మ్యాన్‌వల్‌గా రాయించుకొని రేషన్ తీసుకునేవాళ్లాం. ఆ తర్వాత అందుబాటులోకి వచ్చిన ఈ పాస్ యంత్రాల ద్వారా ఫింగర్ ప్రింట్ లేదా, ఐరిస్ స్కాన్ ద్వారా ఇప్పుడు రేషన్ తీసుకుంటున్నాం. అయితే ఈ యంత్రాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గమనించిన ప్రభుత్వం రేషన్ సేకరణ విధానాన్ని మరింత సులబతరం చేసేందుకు కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే ఫేస్ అథంటికేషన్?. దీని ద్వారా మనం ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఒక్క ఫోటో దిగితే చాలు రేషన్ పొందవచ్చు. ప్రస్తుతం ఈ కొత్త టెక్నాలజీని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం విజయవంతంగా అమలు చేస్తోంది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (%ూణూ%) కింద అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయడానికి రాష్ట్రంలోని డిజిటల్ టెక్నాలజీ, గవర్నెన్స్ విభాగాన్ని ఈ నెల 1 తేదీ నుంచి ఆధార్ ఆధారిత ఫేస్ అథంటికేషన్? వ్యవస్థను ప్రారంభించింది. ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా రేషన్ దుకాణాల్లో వినియోగ దారుల ఫేస్‌ను స్కాన్ చేసి వారికి రేషన్ సరుకులను అధికారులు అందజుస్తున్నారు. ఈ ఫేస్ అథంటికేషన్? వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తున్న దేశంలో మొదటి రాష్ట్రంగా ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్? నిలిచింది. అయితే హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఇప్పటి వరకు అన్ని రాష్ట్రాల్లో లాగా ఈ పాస్ యంత్రం ద్వారానే రేషన్ పంపిణీ ప్రక్రియ కొనసాగేది. కానీ ఈ యంత్రాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ప్రజలు గంటల తరబడి రేషన్ షాప్‌ల వద్దే వేచి చూసే పరిస్థితి వచ్చింది. దీంతో పౌరసరఫరాల శాఖకు ప్రజలు నుంచి ఫిర్యాదులు రావడం పెరిగాయి. ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈ సమస్యపై దృష్టిపెట్టిన ప్రభుత్వం.. వాటిని అదిగమించేందుకు ఈ ఫేస్ అథంటికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది.

2లో

# కేటీఆర్ హాట్ కామెంట్స్



హైదరాబాద్: రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా లేదు.. రైతు రుణమాఫీ లేదని మండిపడ్డారు. కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరువు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రైతు సమస్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. రేవంత్ ప్రభుత్వం అడిగినట్లుగా రైతులు ఆధార్ కార్డులు ఇచ్చినా, వారికి కనీసం బస్తా ఎరువు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకుందో రైతులకు రేవంత్ ప్రభుత్వం వివరించాలని కోరారు. రూ.266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు రూ.325 ఎలా అయ్యిందో రైతులకే కాదు, రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలని నిలదీశారు. ఈ బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తోంది ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కృత్రిమ కొరత ఎవరివల్ల ఏర్పడుతుందో చెప్పాలని అన్నారు. ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మెతన్నలు ఎవరో వెంటనే రేవంత్ ప్రభుత్వం విచారణ జరిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

# గొంతు కోసి హత్య చేసిన దుండగులు

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆదర్శనగర్ లో దారుణం వెలుగు చూసింది. అభం శుభం తెలియని చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత పాశవికంగా హతమార్చారు. జగిత్యాల జిల్లా కోరుట్లలోని ఆదర్శనగర్‌లో 5 ఏళ్ళ చిన్నారి దారుణ హత్యకు గురైంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టిస్తోంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బాలికపై అత్యాచారం చేసి, హతమార్చినట్లు ఆనవాళ్లు లభించడంతో.. పోలీసులు ఈ కోణంలో విచారణ చేపడుతున్నారు. ఆదర్శనగర్‌కు చెందిన ఐదేళ్ల చిన్నారి ఆరు బయట ఆడుకుంటుంది. శనివారం(జూలై 05) సాయంత్రం నుండి చిన్నారి కనపడక పోవడంతో తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చెందారు. గంట పాటు వెతికినా ఆచూకీ దొరకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెతకడం మొదలుపెట్టారు. చివరికి వారి ఇంటి దగ్గరలోని మరో ఇంటి బాత్రూమ్‌లో రక్తపు మడుగులో చిన్నారి పడి ఉంది. హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన బంధువులు. అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఐదేళ్ల చిన్నారిని గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు పోలీసులు. ఈ చిన్నారి తండ్రి ఉపాధి కోసం గల్ఫ్ వెళ్ళాడు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు మాయ మాటలు చెప్పి.. అఘాత్యం చేసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి చుట్టూ పక్కల వారిని విచారిస్తున్నారు. ఇటీవల గంజాయి బ్యాచ్ ఆగడాలు పెరిగిపోయాయి. ఆ పరిసర ప్రాంతంలో ఎవరైన సంచరించారోనని.. వారిపై నిఘా పెట్టారు పోలీసులు. ఈ సంఘటనతో స్థానికులు భయబ్రాంతులకు గురవుతున్నారు. నిందితులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేస్తున్నారు. చిన్నారి మృతదేహాన్ని



పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# గల్లీ లీడర్‌లా ఖర్గే వ్యాఖ్యలు: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, జులై 5 : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు ఢిల్లీ లీడర్‌లా కాకుండా గల్లీ లీడర్‌లా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. బీజేపీపై ఆయన చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తన స్థాయి మరచి ఖర్గే విమర్శలు చేశారని మండిపడ్డారు. 80 ఏళ్ల వయస్సు గల ఖర్గే ఈ స్థాయికి దిగజారుతారని ఎవరూ ఊహించలేదు. 'ఈ వ్యాఖ్యలు మీ సొంతమా? లేక ఎవరైనా ఇచ్చిన స్క్రిప్ట చదివారా?' అని ఖర్గేను ప్రశ్నించారు. కాంగ్రెస్ చేసిన పాపం వల్లే పీవోకే పాక్ పరమైందని ఆరోపించారు. వరుస వైఫల్యాలతో కాంగ్రెసలో అసహనం

2లో

# రేషన్ పంపిణీలో కొత్త టెక్నాలజీ..

ఈ కొత్త టెక్నాలజీని మొదటగా బిలాస్‌పూర్‌లో ప్రభుత్వం ట్రయల్‌రన్ నిర్వహించింది. అది సక్సెస్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాల జిల్లా ఫుడ్ కంట్రోలర్లకు ఈ కొత్త టెక్నాలజీని అములు చేయాలని ఆదేశాలను జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక రేషన్ దుకాణాలలో ఈ టెక్నాలజీని వినియోగించే రేషన్ డీలర్స్ ప్రజలకు రేషన్ పంపిణీ చేస్తున్నారు.

ఈ ఫేస్ అథంటిఫికేషన్ ఎలా పనిచేస్తోంది..

ఈ ఫేస్ అథంటికేషన్ కూడా సేమ్ మన బయోమెట్రిక్ లానే పనిచేస్తుంది. ఈ పాస్ యంత్రంలో మన ఫింగర్ ప్రింట్ నమోదు చేసిన వెంటనే ఎలాగైతే మన వివరాలు వస్తాయో.. ఈ ఫేస్ అథంటికేషన్‌లో కూడా.. ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా మన ముఖాన్ని స్కాన్ చేసిన వెంటనే, ఈ పాప్ యంత్రంలో వినియోగదారుల రేషన్ కార్డులో నమోదు అయి ఉన్న కుటుంబసభ్యులందరి పూర్తి వివరాలు వస్తాయి. అందులో మన పేరుపై క్లిక్ చేసి రేషన్‌ను మనం పొందవచ్చు. అయితే ఇందుకు రేషన్‌కార్డుకు కచ్చితంగా మన ఆధార్ లింక్ చేసి ఉండాలి.

ఈ కొత్త టెక్నాలజీపై ప్రిన్సిపల్ అడ్వైజర్ గోకుల్ బుటెల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈపాస్ యంత్రం ద్వారా బయోమెట్రిక్ మ్యాచింగ్ వైఫల్య సమస్యలు ఎదుర్కొన్నామని.. వాటిని అదిగమించేందుకే ఈ ఫేస్ అథంటిఫికేషన్ వ్యవస్థను తీసుకొచ్చినట్టు తెలిపారు. రేషన్ డీలర్ స్మార్ట్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసిన కెమెరాతో ముఖాన్ని స్కాన్ చేసి లబ్ధిదారుడిని గుర్తించవచ్చని ఆయన తెలిపారు. ఇందుకు కోసం సురక్షితమైన మొబైల్ అప్లికేషన్‌ను వినియోగిస్తున్నామని.. ఇది నెట్‌వర్క్ కనెక్టివిటీ లేదా బయోమెట్రిక్ హార్డ్‌వేర్‌పై ఆధారపడదని ఆయన తెలిపారు.

# గల్లీ లీడర్‌లా ఖర్గే వ్యాఖ్యలు: కిషన్‌రెడ్డి

నెలకొంద న్నారు. రాజ్యాంగ పీఠికలోని సెక్యులర్, సోషలిస్టు పదాల విషయంలోనూ ఖర్గే ప్రజలను తప్పుదోవ పట్టించారని శనివారం ఒక ప్రకటనలో కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఐ డ్రీమ్ యూ–ట్యూబ్ చానెల్ యాంకర్ సౌమ్యారెడ్డిపై బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ మీద తప్పుడు వ్యాఖ్యలు చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెతోపాటు అరుణ్ కుమార్ అనే న్యాయవాది మీద కూడా ఫిర్యాదు చేశారు. గత నెల 25న అరుణ్ కుమార్ అనే న్యాయవాదితో జరిగిన ఇంటర్వ్యూలో తప్పుడు ఆరోపణలతోపాటు అబద్ధాలు చెప్పారన్నారు. కనుక యాంకర్ సౌమ్యారెడ్డి, న్యాయవాది అరుణ్ కుమార్, చానెల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆర్. కె. బాక్స్ క్రికెట్ అండ్ నెట్స్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### ౦ పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్, జులై 6 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో నెలకొల్పిన ఆర్కే బాక్స్ క్రికెట్ అండ్ నెట్స్ ని ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమ సొంత కాళ్లపై నిలబడాలన్న గొప్ప సంకల్పంతో ముందుకు రావడం ఎంతో సంతోషమని ,బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసుకున్న కేదారి ని అభినందిస్తూ మునుముందు తనకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలుపుతూ వారు ఏర్పాటు చేసుకున్న బాక్స క్రికెట్ అండ్ నెట్స్ దినదిన అభివృద్ధి చెందాలని వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జులై 6 ( నమస్తే హైదరాబాద్ ):**
బాబు జగ్జీవన్ రామ్ గారి 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు గా భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూలు కులాల సేవా సంఘం అధ్యక్షులు కొందూరు రాములు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పద్మావతీ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

## -ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూలై 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ లోని అదివారం పద్మావతి కాలనీ లో కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఉప్పల్ డివిజన్ లోని అన్ని కాలనీలలో కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,మోదుగు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,అరవింద్ శ్రీనివాస్, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మధు, శ్రీధర్ రెడ్డి, ప్రొఫెసర్ బిక్షం, వట్టపల్లి శ్రీనివాస్, తుమ్మల దేవేందర్ రెడ్డి,రాజేంద్రప్రసాద్, కృష్ణ, గూడూరు నరసింహ రెడ్డి, ఎల్ ఎస్ ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి,బుచ్చిరెడ్డి, రమేష్, విజయ రాములు, సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అభి, ఆంజనేయులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజలే సత్యం..ప్రజా సమస్యలే నిత్యం...

### పరిష్కారం దిశగా గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్

### బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ మల్లాపూర్ లోని పఠాన్ బస్తీ లో పర్యటించిన నెమలి అనిల్ కుమార్






**ఉప్పల్, జులై 6 ( నమస్తే హైదరాబాద్ ):**
బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ లోని పఠాన్ బస్తీ లో ఆదివారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించారు.కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి ఉన్నతాధికారులతో మాట్లాడి,ఇంటింటికి తిరిగి ఇప్పటి వరకు అమలు అయిన ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయో లేదో అని ఆరా తీయడం జరిగింది. అలాగే పథకాలు అందని వారికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో ప్రతీ ఇంటికి ఆరు గారంటీలు అందేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్ సి సెల్ అడ్వైసర్ పీజీ .సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ ,పంజాల శ్రీనివాస్ ,కె.సురేష్ గౌడ్ ,మల్లాపూర్ ఎస్ టి. సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్ ,మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు ,అశోక్ గౌడ్ ,జానీ ,అక్కు ,హరి ,భాను ,భరత్ ,రఘు ,వెంకట్, మహిళా నాయకురాళ్లు ఇంతియాజ్ బేగం ,ఇష్రాత్ బానో తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం కోసమని వచ్చాడు.. బాత్‌రూమ్‌లో శవమై కనిపించాడు.. అసలు ఏం జరిగింది!

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసైన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. హాస్టల్ బాత్‌రూమ్‌లో టవాల్‌తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వీర్లపల్లి పవన్ (24) అనే యువకుడు కొన్నేళ్ల క్రితం ఉద్యోగం కోసం హైదరాబాద్‌కు వచ్చాడు. బేగంపేట్‌లో ఉన్న ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం రావడంతో.. జాబ్ చేస్తూ ఎల్లారెడ్డిగూడలో ఉన్న ఓ బాయ్స్ హాస్టల్‌లో ఉండి జీవనం సాగిస్తున్నాడు. అయితే పవన్ గత కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డట్టు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు.ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెట్టుబడి పెట్టి పవన్ డబ్బులు పొగొట్టుకున్నాడు. ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు ఇటీవలే పవన్ చేసిన కొన్ని అప్పులను కట్టినట్టు పోలీసులు దర్యాప్తులో తేలింది. అయితే ఆన్‌లైన్‌లో డబ్బులు పోవడం, ఇంట్లో వాళ్లకు తెలియడంతో మనస్తాపానికి గురైన పవన్ ఆదివారం ఉదయం బాత్రూమ్‌కు వెళ్లి ఎగ్జాస్ట్ ఫ్యాన్‌కు టవాల్‌తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం బాత్‌రూమ్‌కు వెళ్లిన పవన్ ఎంత సేపటికి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన రూమ్ మెట్స్ హాస్టల్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో సిబ్బంది బాత్రూమ్ తలుపులు పగులగొట్టి చూడగా.. పవన్ ఎగ్జాస్ట్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. దీంతో కంగారుపడిపోయిన హాస్టల్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి పరిశీలించారు.

# ప్రజల మధ్య ఐక్యతకు, త్యాగనిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం

## బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్



**ఉప్పల్, జులై 6 ( నమస్తే హైదరాబాద్ ):** హిందూ, ముస్లింలు కలిసి ఘనంగా జరుపుకునే పీర్ల పండగ (మొహర్రం) ప్రజల మధ్య ఐక్యతను, సోదర భావాన్ని పెంపొందిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, నేర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నేర్గం భాస్కర్ గౌడ్ అన్నారు. ఉప్పల్ లోని వారి నివాసానికి ఆదివారం పీర్లు (సవారీ) వచ్చిన సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి దట్టీలు కట్టి, పీర్ల మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పవిత్ర మొహర్రం పర్వదినం సందర్భంగా శాంతి, సౌభాగ్యం, పరమత బేధం లేకుండా దేశంలో మత సామరస్యం వెల్లివిరియాలని పేర్కొన్నారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పీరీలను కొలువడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేర్ధం భాస్కర్ గౌడ్ కుటుంబ సభ్యులు, ముస్లిం ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలసిన తెలంగాణ రైల్వే జేఏసీ బృందం

**కాజీపేట్ జులై 6 నమస్తే హైదరాబాద్** కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం ఫలుదపాలు ఆయన కలిసి తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేట లోనే నిర్మించాలని సంజయ్ అదేవిధంగా అప్పటి కేంద్ర టూరిజం మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి కలిసి కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్య కొంతమేరకైనా తగ్గుతుందని అప్పటి హనుమకొండ బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో విన్నవించుకున్న సందర్భంగామరియు తెలంగాణ రైల్వే జేఏసీ పోరాటాల ఫలితంగా ఈ పోరాటంలో అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, వ్యాపార సంఘాలు ఇలా అనేక సంఘాలతో పోరాడిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి,అప్పటి రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని కేటాయించడం ద్వారా అప్పటి బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో %+%. కిషన్ రెడ్డి ప్రోద్బలంతో తేదీ :08-07-2023 రోజున మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హన్మకొండ కు తీసుకువచ్చి శంకుస్థాపన చేయడం జరిగింది! ఇప్పుడు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ 80% పనులు పూర్తికావచ్చిన సందర్భంగా... ఏదైతే గతంలో 1983 లో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రకటన చేసి దానిని 1985లో పంజాబ్ రాష్ట్రం తరలించడం అక్కడ నెలకొల్పబడిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో కేవలం ఉద్యోగాలు అన్ని పంజాబ్ రాష్ట్ర ప్రాంత ప్రజలకు మాత్రమే ఇవ్వడం జరిగింది. అదే జీవో ప్రకారం కాజీపేటలో నెలకొల్పబడుతున్న మల్టీ పర్పస్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలలో కొంత శాతం, స్థానిక జిల్లా ప్రజలకు కొంత శాతం, తెలంగాణ రాష్ట్ర ప్రాంత నిరుద్యోగులకు కొంత శాతం మేరకు ఉద్యోగాలు కల్పించాలని! ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, తాత్కాలిక ఉద్యోగులను అతి పెద్ద పరిశ్రమ అయిన కాజీపేట మల్టీపర్పస్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు కల్పిస్తే బాధ్యతాయుతంగా పని చేయలేరని కాబట్టి ఈ ప్రాంత ప్రజల అభిమతం మేరకు ఈ ప్రాంత ప్రజలకు కనీసం 68% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రంలో పొందుపరచడం జరిగింది.

అదేవిధంగా సౌత్ సెంట్రల్ రైల్వే లోని 6 డివిజన్లలో విజయవాడ, గుంతకల్, గుంటూరు డివిజన్లో కొత్త జోన్ గా ఏర్పడినటువంటి సౌత్ కోస్ట్ రైల్వేలోకి వెళ్లిపోవడమే కాకుండా... గతంలో వాల్టేర్ డివిజన్ ఎత్తివేసి సౌత్ పోస్ట్ రైల్వే హెడ్ కోటర్ గా ప్రకటన చేసి ఇప్పటి ఏపీలోని అక్కడి ప్రభుత్వం డిమాండ్ మేరకు మళ్ళీ విశాఖపట్నం పేరుతో వారికి కొత్త డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు సౌత్ సెంట్రల్ రైల్వేలో సికింద్రాబాద్,



హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే ఉన్నాయని కనుక గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల అభిమతం కోసం మరి తెలంగాణ రైల్వే జేఏసీ పోరాట స్ఫూర్తిని గౌరవిస్తూ సౌత్ సెంట్రల్ రైల్వేలో 6 డివిజన్ కలిసి ఉన్నప్పుడే కాజీపేట సబ్ డివిజన్ 42.8% శాతం లాభాలను ఇచ్చిన ఘనత కాజీపేటకు ఉంది కాబట్టి! సికింద్రాబాద్ డివిజన్ ఈ జోన్ బైఫెరికేషన్లో అతి పెద్ద డివిజన్ గా ఏర్పడిన కారణంగా... పరిపాలన విజన్ లో రైల్వే అధికారులకు ఉద్యోగులకు అధిక భారం ఏర్పడుతుంది కాబట్టి కాజీపేట ను మరొక రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని రాబోయే రోజులలో కాజీపేట రైల్వే డివిజన్ గా ఏర్పడితే భారత రైల్వే లోనే ఒక ఐకాన్ గా నిలుస్తుందని కాబట్టి మా వినతి మేరకు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ దృష్టికి అదే విధంగా రైల్వే బోర్డ్ చైర్మన్ దృష్టికి ఈ మా కోరికలను మీరు వారి దృష్టికి తీసుకెళ్లి కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాల విషయలు పరిష్కారం చేయాలని వినతి పత్రంలో కోరడం జరిగింది. మా వినతిపత్రం మేరకు మా సంభాషణను వినమ్రంగ స్వీకరించి రాదనుకున్న కోచ్ ఫ్యాక్టరీని తీసుకువచ్చి నిర్మాణం చేస్తున్నాం కాబట్టి మనం కొంత ఓపికతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేద్దాం అన్నా... నీ కోరికలను మీరు చెప్పిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి కూడా కలిసి సముచితంగా ఉన్న మీ కోరికలను కృషి చేస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్: దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్: కొండ నర్సింగారావు, పి రమేష్, నమిండ్ల మనోహర్, కాజీపేట చిరు వ్యాపారులు టోనీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8 న కట్ట మైసమ్మ దేవాలయం వద్ద బోనాలు

- జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో
- ప్రముఖులను ఆహ్వానించిన జేఏసీ నేతలు





**హైదరాబాద్, జూలై 6 ( నమస్తే హైదరాబాద్ ):** ఈనెల 8న లోయర్ ట్యాంక్ బండ్ లోని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో బోనాలు నిర్వహిస్తున్నట్లు జేఏసీ కన్వీనర్, తెలంగాణ జన సమితి కార్మిక విభాగం కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ వెల్లడించారు. ఆషాడ మాస బోనాలను పురస్కరించుకొని జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ కార్మికులు పెద్ద ఎత్తున ఈ బోనాల ఉత్సవాలను మంగళవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆషాడ మాస బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరుకారున్నారని శ్రీనివాస్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠా గోపాల్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, జిహెచ్ఎంసి కమిషనర్, తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, స్థానిక కవాడిగూడ గాంధీనగర్ కార్పొరేటర్లు తదితరులు అతిథులుగా రానున్నారని ఆయన వెల్లడించారు . ఆదివారం వి హనుమంతరావుని కలిసి ఆహ్వాన పత్రాన్ని కార్మిక నాయకులు అందజేశారు.. కావునా జిహెచ్ఎంసి కార్మికులు తెలంగాణ వాదులు, తెలంగాణ జన సమితి కార్మిక విభాగం నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఔట్సోర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జహీర్, ప్రధాన కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు.

# అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ నుండి ఠాగూర్ ఇంటి వరకు రోడ్డును త్వరలో వేస్తాం

- నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, జూలై 6 ( నమస్తే హైదరాబాద్ ):**అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ నుండి ఠాగూర్ ఇంటి వరకు రోడ్డు చాలా అధ్వాన్నంగా తయారైందని రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీలలో అన్ని ప్రాంతాలలో సిమెంటు రోడ్లు వేయించారు. మా వీధిలో మాత్రం రోడ్లు వేయడం లేదని స్థానిక బస్తీ వాసులు ఆదివారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను నివాసంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ మీ ప్రాంతంలో చిన్న వర్షం వచ్చిన ఇళ్లల్లోకి నీళ్లు వచ్చే పరిస్థితి ఉండే ముందుగా ఆ సమస్య పరిష్కారం కోసం చాలా ప్రయత్నం చేసి చివరకు రెండు అడుగుల వర్షపు నీటి పైప్లైన్ వేసి సమస్య పరిష్కరించడం జరిగిందని, అనంతరం సిమెంట్ రోడ్లు కూడా వేయడం జరిగిందని తెలిపారు.ఆ ప్రాంతంలో కేవలం ఒక్క రోడ్డు మాత్రమే వేయలేకపోయాము. ఈ రోడ్డు కోసం కూడా సుమారు 30 లక్షల రూపాయలు ప్రతిపాదనలు పంపడం జరిగింది. తొందరలోనే నిధులు మంజూరు చేయించి సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగేలా చూద్దామని కార్పోరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.

# గాంధీభవన్ లో ఘనంగా ఏకలవ్య జయంతి




**హైదరాబాద్, జూలై 5 ( నమస్తే హైదరాబాద్ ):** ఎరుకల ఆరాధ్య దైవం ఏకలవ్య జయంతి వేడుకలు గాంధీ భవనంలో ఘనంగా నిర్వహించారు. జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైకోర్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్, టి పి సి వైస్ అధ్యక్షుడు కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏకలవ్య చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు.

కాంగ్రెస్ నాయకులు బుడ్డా సత్యనారాయణ,కూరాకుల కృష్ణ,కూరాకుల మల్లికార్జున్, శ్రీరామ్ శివకుమార్, శేఖర్, సాంబయ్య, శ్రీనివాస్, శ్రీను, శ్యామల, యెల్లయ్య, సమ్మయ్య, రాజు, సుధాకర్,రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

మహాభారతంలో ఎరుకుల జాతి మూల పురుషుడైన ఏకలవ్యని చరిత్ర ఒక ప్రత్యేక మైన గుర్తింపు కలిగిందన్నారు. నేటి తరం, రా బోయే తరాలకు ఆమహానుభావుడే ఆదర్శమని అన్నారు. ఎరుకల జాతిని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సరైన న్యాయం చేస్తుందని పేర్కొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**కూకట్ పల్లి నియోజకవర్గంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్లమెంటు ఇంచార్జ్ లక్ష్మారెడ్డి హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మండే మార్కెట్ ఆటో యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా యాదగిరి ఘనవిజయం



## – గెలుపొందిన వారిని సత్కరించిన నేర్ధం భాస్కర్ గౌడ్

**ఉప్పల్, జూలై 6 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ లోని మండే మార్కెట్ ఆటో యూనియన్ ఎన్నికల్లో యాదగిరి ప్యానల్ ఘన విజయం సాధించింది. అధ్యక్షునిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా శేఖర్ రెడ్డి, కార్యదర్శిగా లక్ష్మణ్ లు ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ హాజరై గెలుపొందిన యూనియన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 400 మంది సభ్యులు ఉన్న ఈ సంఘంలో తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన ఆటో యూనియన్ ప్రతినిధులు గెలవడం రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి శుభసూచకమని పేర్కొన్నారు. ఆటో యూనియన్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎన్నికలకు భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి లు పోషించిన పాత్ర గొప్పదిని అన్నారు. కార్యక్రమంలో తామస్, బుచ్చి రెడ్డి, పూజారి సాయి, సైదులు, లింగమల్లేష్ ఆటో యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేద వితంతువులకు 1000 రూపాయల ఆర్ధిక చేయూత పెనూయేలు బాప్టిస్ట్ సంఘం





**కాజిపేట్ జులై 6( నమస్తే హైదరాబాద్):** కాజీపేట లోని పెనూయేలు బాప్టిస్ట్ సంఘం లో గల పేద వితంతువులకు సంఘం తరుపున చర్చి యందు ఉన్న 30 మంది పేద వితంతువులకు ఒక్కరికి కి ప్రతి నెల 1000 చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నం అని సంఘం. కార్యదర్శి సంతోష్ కుమార్. చెప్పారు.. మొదట్లో 150 రూపాయలుగా ఉన్న ఈ హార్ధికసహాయం, ఇప్పుడు 1000 కు పెంచి చర్చ సంఘం లో ఉన్న పేద వితంతువులకు ఇస్తున్నాం అని తెలిపారుఅలాగే సంఘం తరుపున ఆర్థికంగా ఇబ్బంది ఉన్న వాళ్ళకి కూడా సహాయం అందిస్తాం అని చెప్పరు ఈ కార్యక్రమంలో పెనూయేలు బాప్టిస్ట్ సంఘం కార్యదర్శి సంతోష్ కుమార్. కోశాధికారి జి క్రిస్టాఫర్ మరియు ముప్పై మంది పేద వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ లో రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ శాఖ ప్రారంభం

## ముఖ్యఅతిథులుగా చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ టి. సుధీర్ రెడ్డి






**ఉప్పల్, జులై 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకా నగర్ ప్రధాన రహదారిపై 9వ శాఖ రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 9 వ శాఖను ఆదివారం బ్యాంకు చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ టి. సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై శాఖను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజధాని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రజలకు చేరువగా, నమ్మకంగా సేవలందించే లక్ష్యంతో పని చేస్తోంది. గత కొన్నేళ్లుగా విశ్వసనీయంగా బ్యాంకింగ్ సేవలు అందిస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని గెలుచుకుంది. ఇప్పుడు హైదరాబాద్ నగరంలో ఇది తొమ్మిదవ శాఖగా ప్రారంభమవుతోందని తెలిపారు. చిలకానగర్ పరిసర ప్రాంత ప్రజలకు ఈ బ్యాంకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని హోమ్ లోన్, గోల్డ్ లోన్, పర్సనల్ లోన్, వాహన రుణాలు, విద్యా రుణాలు, ముద్రా రుణాలు తదితర విభిన్న రకాల రుణ సదుపాయాలను బ్యాంకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. బ్యాంకింగ్ సేవల విస్తరణతో పాటు, ప్రామాణికత, పారదర్శకతను పాటిస్తూ, ఖాతాదారుల అభివృద్ధికి తోడ్పడతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి. రామ్ రెడ్డి, ఎల్.విజయగోపాల్ రెడ్డి, ఘనశ్యామ్ భాటి, ఎ. జైపాల్ రెడ్డి, జి. నిర్మలా దేవి శ్రీమతి జి. క్రాంతి రెడ్డి, కె. శ్రీరాములు బి. నర్సింగ్ రావు, కె. ప్రసాద్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్, పి. ఆదినారాయణ రెడ్డి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

## ౦ ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

**ఉప్పల్, జూలై 6 ( నమస్తే హైదరాబాద్ ):** డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రామంతపూర్ డివిజన్ కామాక్షి పురం కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ లో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన, కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కో కన్వీనర్ ఉలుగొండ నారాయణదాసు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ , రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ గారు మాట్లాడతూ శ్యామాప్రసాద్ ముఖర్జీ, ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడని కొనియాడారు, కార్యక్రమంలో వేములకొండ సోమశేఖర్ గౌడ్, రేవు నరసింహ కురుమ, తమ్మలి రవి, కల్మకల లింగం, దర్శనల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, మధుసుదన్ గౌడ్, వేముల తిరుపతయ్య, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జక్కా పర్వతాలు, వెంకన్న, వెంకటయ్య, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రణయ్ భాస్కర్ జయంతి & వర్ధంతి సందర్భంగా హౌస్ ఆఫ్ చెయ్ అనాధశ్రమంలో బ్రెడ్ , పండ్ల పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు





**కాజీపేట జులై 6 (నమస్తే హైదరాబాద్ ):** మాజీ మంత్రివర్యులు ప్రణయ భాస్కర్ జయంతి మరియు వర్ధంతి సందర్భంగా హౌస్ ఆఫ్ జాయ్ అనాధాశ్రమంలో 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని అనాధ పిల్లలకు బ్రెడ్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్ , మాజీ కార్పొరేటర్ తండమల్ల వేణు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంచు కృష్ణ,మైనార్టీ నాయకుడు మొహమ్మద సోనీ , 47వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు 63వ డివిజన్ అధ్యక్షులు రంజిత్ 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివ, నయీమ్ సుధీర్ దువ్వ నరేష్,మైలారం శంకర్ సయ్యద్ యాకోబ్, అఫ్జల్ పాషా,, పప్పుల గోవర్ధన్, రాబర్ట్ రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్లు నరికివేత - గీత కార్మికుల నిరసన దీక్ష

**పోచారం జులై 6 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్ పోచారం మున్సిపాలిటీ పరిధిలోనీ తాటి చెట్ల నరికి వేసిన వెంచర్ యజమాని. కోర్రేముల రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 311 నుండి 313, 324,326/%లా, 327/లా% లలో గల భూమి లో లేఔట్ కోసం అడ్డంగా ఉన్నా తాటి చెట్లను నరికి వేశారు. మాజీ ఎక్సయిజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గీత వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గీత కార్మికుల పొట్ట కొట్టారంటు మండిపడ్డాడు,
ఇంత దారుణంగా 85 చెట్లను నరికి వేయడం ఏమిటి అని ప్రశ్నించారు. గీత కార్మికుల కోసము సంబంధించిన మంత్రి వెంటనే స్పందించి రీప్లాంటేషన్ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవలని అప్పటి వరకు వెంచర్ పర్మిషన్ రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు

వెంచర్ యాజమాన్యం సంప్రదించగా వారు మాట్లాడుతూ మేము సంబంధిత అధికారుల నుండి పర్మిషన్ తీసుకొని చెట్లను నరికి వేసినట్టు తెలిపారు.



# దేవనూర్ గ్రామంలో మొహరం పండుగ ఘనంగా నిర్వహించిన ముస్లిం సోదరులు సోదరీమణులు





**ధర్మసాగర్ జులై 6 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామంలో మొహరం పండుగ చాలా ఘనంగా నిర్వహించారు ఈ పండుగను కులమతలా కు అతీతంగా అందరు కలిసి పెద్ద ఎత్తున పండుగ జరుపుకున్నారు హిందువులు ముస్లిమ్స్ అనే తారతమ్యం లేకుండా గ్రామంలోని ప్రజలందరూ పర మతాన్ని గౌరవిస్తూ ఈ పండుగలో పాల్గొన్నారు కుల పెద్దలు మొహమ్మద్ అష్రఫ్ మాట్లాడుతూ అన్ని కులాలు కలిసి మొహరం పండుగ మా గ్రామంలో పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారనిగ్రామ ప్రజలు సర్వమత సమానత్వాన్ని పాటిస్తున్నారని పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ అల్లా దయ గ్రామ ప్రజలపై తెలంగాణ ప్రజలపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కుల పెద్దలు అష్రాఫ్ యాకూబ్ పాషా సాజిత్ పాషా రహీం పాషా దుమ్ము సలీం గౌస్ షరీఫ్ ఇసుఫ్ రబ్బాని ముజ్జు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను పరిష్కరించండి -మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ పెద్ద చెరువు గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రూ. 14.5 కోట్ల భారీ నిధులతో పీర్జాదిగూడ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసి, కార్పొరేషన్ పరిధిలోని ప్రజల అవసరాలకు తగిన విధంగా అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. అప్పట్లో పచ్చదనం, ఆహ్లాదకర వాతావరణం, ఆహ్లాదభరితమైన పర్యావరణం అక్కడ కనిపించేది. అయితే ప్రస్తుతం చెరువు పరిస్థితి ఎలా ఉందో స్వయంగా తెలుసుకునేందుకు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఆధ్వర్యంలో, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఇతర నాయకులు కలిసి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు చెరువు వద్ద నెలకొన్న ప్రధాన సమస్యలైన:దుర్వాసన దోమల పెరిగిన ఉధృతి గుర్రపు డెక్క వల్ల కలుగుతున్న అసౌకర్యండ్రైనేజీ నీరు చెరువులో కలవడాన్ని నిరోధించే చర్యలు పారిశుధ్య నిర్వహణ లోపాలు ఓపెన్ జిమ్, – చిల్డ్రన్ ప్లేఏరియా వంటి వసతుల ఏర్పాటు అవసరం ఉందని ప్రజల నుండి తెలుసుకోవడం జరిగింది. ఇవన్నీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకునేలా కమీషనర్ త్రిశేశ్వర్ రావు, మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్ గౌడ్, కిరణ్ నాయక్,శంకర్ రావు, వెంకట్, పింగళి జోగిరెడ్డి,ప్రవీణ్,పాశం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ చొరవతో రూ 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు

## నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్



**నమస్తే హైదరాబాద్ :** వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేదరాలి పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2.5 లక్షలు ఎల్ఓసి మంజూరీ చేయించి ఔదార్యం చూపారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం సజ్జాపురం గ్రామానికి చెందిన బొరిగొర్ల మల్లమ్మ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చేతిలో ఉన్న చివరి రూపాయి వరకు ఖర్చు కాగా ప్రభుత్వ నుండి ఆర్థిక సహకారం అందించాలని మల్లమ్మ బంధువులు పాలకవీడు మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్ ను ఆశ్రయించారు. దీంతో బుజ్జి మోతిలాల్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి ఉత్తమ్ వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వైద్య చికిత్సల నిమిత్తం రూ 2.5 లక్షలు మంజూరి చేయించారు. మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ శుక్రవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితురాలు మల్లమ్మ కు మంజూరైన రూ 2.5 లక్షల ఎల్ వో సి ని అందజేసి అండగా ఉంటానని ధైర్యం కోల్పోవద్దని బాధితురాలు కి భరోసా కల్పించారు. మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, శంకర్, శేఖర్ తదితరులున్నారు.

# ముటుకూరు గ్రామం నందు జులై 7వ తేదిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండా దిమ్మె ఆవిష్కరణ.

**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామం నందు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జులై 7వ తారీఖున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముటుకూరు గ్రామం నందు ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె ఆవిష్కరణ, గ్రామంలోని మాదిగ పెద్దలు,యువకులు,పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. అదేవిధంగా ముటుకూరు గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నుకోవడం జరిగినది,గ్రామ అధ్యక్షుడిగా మాచర్ల సురేష్,ఉపాధ్యక్షుడిగా మాచర్ల సుదీర్,మాదిగ కాలనీ పెద్దలు,సంఘ పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల





బుజ్జి,పులిమెల మాచర్ల మరియబాబు,మాచర్ల రోశయ్య,పులిమెల అన్నారావు,మాచర్ల లూకయ్య,మాచర్ల పున్నారావు,మాచర్ల పేరయ్య,మరియు కాలనీ పెద్దలు,సంఘ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట నియోజకవర్గంలో సుపరిపాలన కార్యక్రమం



ఎస్. రాయవరం మండలం గునుపూడి గ్రామంలో సుపరిపాలన కార్యక్రమం మూడవ రోజు నిర్వహించారు. కార్యక్రమలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రహదారి, తాగునీటి సమస్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుని ఎన్నికల పరిశీలకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పాయకరావుపేట టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేతలకు 2 టార్గెట్స్, 2 వార్నింగ్స్ ఇచ్చిన ఖర్గే



ఒక రోజంతా హైదరాబాద్‌లో బిజీబిజీగా గడిపారు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే. నేతలతో వరుస సమావేశాలు, పార్టీ ఆఫీస్‌లో జరిగిన ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యకర్తల సమావేశంలో పాల్గొని విపక్షాలను టార్గెట్ చేశారు. అయితే పార్టీ అంతర్గత సమావేశాల్లో పాల్గొన్న ఖర్గే.. తెలంగాణ కాంగ్రెస్ నేతలకు రెండు టార్గె్ట్లు ఇవ్వడంతో పాటు రెండు వార్నింగ్స్ కూడా ఇచ్చారని తెలుస్తోంది. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని సూచనఖర్గే ఇచ్చిన రెండు టార్గెట్స్ ఎన్నికల్లో పార్టీని గెలిపించడమే. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ రెండు ఎన్నికల్లో పార్టీ విజయాలు సాధించాల్సిందే అని ఖర్గే పార్టీ నేతలకు స్పష్టం చేశారు. ఇందుకోసం పార్టీ నేతలంతా కష్టపడి పని చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలు, నేతలదే అన్నారు. నేతలంతా కష్టపడి పని చేస్తే కాంగ్రెస్ గెలుపు కష్టమేమీ కాదన్నారు. నేతలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ఖర్గేమరోవైపు టీపీసీసీ సమావేశంలో ఖర్గే వార్నింగ్స్ కూడా గట్టిగానే ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే పదవులు వస్తాయని స్పష్టం చేశారు. ఇచ్చిన పదవులను నేతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ నేతలు ఇష్టానుసారం మాట్లాడొద్దని ఖర్గే తెలిపారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి ఒకే తాటిపై నిలవాలన్నారు. ఇక కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై ఖర్గే ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేలు గ్రూప్‌లు కడితే భయపడతారని అనుకుంటున్నారని.. కానీ అది జరగదని తేల్చిచెప్పారు. పార్టీలో ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను పట్టించుకోబోమన్నారు. కొండా మురళి, అనిరుధ్ రెడ్డి వంటి నేతలను ఉద్దేశించే ఖర్గే ఈ కామెంట్స్ చేశారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామన్న రేవంత్మరోవైపు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 100 అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంటుందన్నారు సీఎం రేవంత్. ఖర్గేతో పాటు కాంగ్రెస్ సామాజిక న్యాయభేరి సభలో పాల్గొన్న సీఎం రేవంత్.. వచ్చేసారి తెలంగాణలో 15 పార్లమెంట్ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్‌కు దిశానిర్దేశం చేసేందుకు హైదరాబాద్ పర్యటన చేపట్టిన ఏఐసీసీ చీఫ్ ఖర్గే సూచనలు, వార్నింగ్‌లను నాయకులు ఎంతవరకు పట్టించుకుంటారో చూడాలి.

## చెరువు పనిని పరిశీలిస్తున్న టిఏ చిన్నయ్య

నమస్తే హైదరాబాద్ : ఉలవపాడు, పెద్దచెరువులో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులను టి ఏ చిన్నయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు గంటలు సేపు కొలత ప్రకారం పని చేయాలని శ్రామికులకు సూచించారు. శ్రామికులు మంచినీళ్లు తమ వెంట తెచ్చుకోవాలని చెప్పారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు పనిని కల్పిస్తామని తెలిపారు. ఒకరికి బదులు మరొకరు పనికి రావద్దని వివరించారు.



## గుత్తి, పామిడి ఎస్సీ, ఎస్టీ, ఇంటర్, డిగ్రీ, విద్యార్థులకు హాస్టల్స్ ఏర్పాటు చేయాలి



నమస్తే హైదరాబాద్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ ఆవరణలో హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బి. మోహన్ నాయక్ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు. బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ గుత్తి, పామిడి, పట్టణంలో చదువుతున్నా ఎస్టీ, ఎస్సీ, ఇంటర్, డిగ్రీ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో భోజనానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలు నుండి వచ్చే విద్యార్థులకు, బస్ పాస్ భోజనం ఖర్చులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఇవ్వలేని పరిస్థితి ఉందని కూలీ పనులు వల్ల వచ్చేఆదాయంత కుంటుంబాలను పోషించుకోలేక పిల్లలను చదివించు కోలేక తీవ్ర కష్టాలు పడుతున్నారని కొంత మంది విద్యార్థి, విద్యార్థులు, కళాశాలు మానేసి కూలీపనులకు వెళ్ళుచున్నారని విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని కూటమి ప్రభుత్వం వెంటనే గుత్తి, పామిడి, పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, ఇంటర్, డిగ్రీ, విద్యార్థులకు, హాస్టల్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో గోపినాథ్ , మంజునాథ్ ,బాషా ,అశోక్ ,భాస్కర్ రెడ్డి ,రమేష్ ,రాజు ,మణికంఠ ,చంటి ,బాబు ,వంశీ పాల్లోన్నారు...

## అమరావతి మండల డిప్యూటీ తాసిల్దారుగా రాజా



నమస్తే హైదరాబాద్ : : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ అమరావతి మండల డిప్యూటీ తాసిల్దారుగా ఎం.రాజా బాధ్యతలు స్వీకరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా రెవిన్యూ సేవలు అందిస్తామని తెలిపారు గతంలో అమరావతిలో పనిచేసి డిప్యూటీ తాసిల్దారిగా దాచేపల్లి వెళ్లి మరల తిరిగి బదిలీల్లో భాగంగా అమరావతికి వచ్చారు

## ఘనంగా వంగవీటి మోహన్ రంగా 78వ జయంతి వేడుకలు

నమస్తే హైదరాబాద్ : పామూరు పట్టణంలోని కందుకూర్ నందు కీ శే . వంగవీటి మోహన్ రంగా 78 వ జయంతి వేడుకలు జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్ , ఆకుపాటి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు



# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





నమస్తే హైదరాబాద్ : జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్నారు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమావేశంలో నియోజకవర్గంలోని పలు సమస్యలను అధికారులకు వివరించారు స్థానిక సంస్థలు బలపడితేనే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన అధికంగా జరుగుతుందన్నారు ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారురహదారులు,విద్య,ప్రజా ఆరోగ్యం త్రాగు,సాగునీరు డొంక రోడ్ల అభివృద్ధికి జెడ్పీ నిధులను అధికంగా కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామ అభివృద్ధి కృషి చేయాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

# పేదలను ఆదుకుంటున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే





నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండల నాగవరం గ్రామంలో మూడవరోజు తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ శుక్రవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి గురించి వివరించారు ఇంటింటికి సుపరిపాలన ప్రభుత్వ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం పేదలను ఆదుకోవడానికి చంద్రబాబు సంక్షోభంలో కూడా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని తెలిపారు రానున్న కాలంలో మరింత సంక్షేమం అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందని చెప్పుకొచ్చారు పెదకూరపాడు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి అధికారులు తాసిల్దార్ వెంకట నాగరాజు, ఎంపీడీవో రవికుమార్, పిఓపిఆర్డి శ్రీనివాసరావు, కోసూరు మండల తెదేపా నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మొగల్ జాన్, నలజాల సదాశివరావు, సీనియర్ మహిళ నాయకురాలు వేగుంట రాణి, ఏపూరి నాగేశ్వరరావు, నల్లజాల కోటేశ్వరరావు, జనసేన నాయకులు ఎర్రశెట్టి రామకృష్ణ, కొండవీటి శ్రీను, మన్యం శ్రీనివాసరావు, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న గ్రామ మండల నాయకులు పాల్గొన్నారు

# కొలిమిగుండ్ల ఎమ్మార్వో కార్యాలయ పరిసరాల్లో ఈగలు దోమలు వాలిన బొప్పాయి పండ్లను అమ్ముతున్న వ్యాపారి రామాంజనేయులు

### రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాలి జాతీయ మానవ హక్కుల సంస్థ ఎస్సీ సెల్ కొలిమిగుండ్ల మండల సభ్యులు ఎం . నాగరాజు

నమస్తే హైదరాబాద్ : ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ సంస్థ ఎస్సీ సెల్ కొలిమిగుండ్ల సభ్యులు ఎం నాగరాజు అన్నారు కొలిమిగుండ్ల లో ఆయన శుక్రవారం మాట్లాడుతూ కొలిమిగుండ్ల తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఈగలతో దోమలు వాలిన బొప్పాయి పండ్లు అమ్ముతున్నారని వ్యాపారి రామాంజనేయులును అడగగా ఎమ్మార్వో గారు రెవెన్యూ అధికారులు పర్మిషన్ ఇచ్చారని వ్యాపారి రామాంజనేయులు జవాబు ఇచ్చారు అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయం కు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు వచ్చే ప్రజలు వృద్ధులు ఆ దోమలు ఈగలు వాలిన బొప్పాయి పండ్లు తినడం వలన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వివిధ అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఎంతైనా ఉందని ప్రజలు అనారోగ్యాన్ని గురి కాకుండా వారి ఆరోగ్య పరిరక్షణ కొరకు అధికారులు కృషి చేయాలని ఆయన అధికారులను కోరారు









## నట్ల నివారణ మందులు కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ : పోకూరి మాల్యాద్రి, మండలంలోని నలదలపూరు గ్రామములో ఉచిత నట్టల నివారణ కార్యక్రమం శుక్రవారం జరిగి%శీ% ది .పోకూరు పశు వైద్యులు యస్. సుధాకర్ పాల్గొని సన్న జీవాల రైతులకు అవగాహనా కలిపిస్తూ ప్రస్తుతం హాస్పిటల్ లో అన్నీ రకాల టీకాలు అందుబాటులో ఉన్నాయని గొర్రెలు మేకల కాపారులు సకాలంలో ముందస్తుగా టీకాలు చేయించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం సంవత్సరములో రెండు సార్లు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నారు సన్న జీవాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని గొర్రెలు, మేకలకు డివర్మింగ్ మందులు తాపించడం వలన గొర్రెలు మేకలలో గుండ్రటి పురుగులు, లివర్ ఫ్లూక్స్, బద్దెపురుగులు నశించి ఆరోగ్యం గా ఉండి త్వరగా చూడు కట్టడం, పునరుత్పత్తి లో సమస్యలు లేకుండా ఆరోగ్యం గా ఉండే పిల్లలు పుడుతాయని మరియు తొందరగా బరువు పెరుగుతాయని తెలియజేసారు కార్యక్రమం లో మన్నం. కృష్ణ, మన్నం.సుబ్బారావు, నవులూరి.కృష్ణయ్య, అత్తోట. సురేష్ అత్తోట. రవి,కాపులూరి. అంకయ్య రైతులు పాల్గొన్నారు. నలదలపూరు రైతు సేవా కేంద్రం పశు వైద్య సహాయకులు మనోహర్, దినేష్ రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఏఎంసి మాతృమూర్తికి నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి మాతృమూర్తి అన్నపూర్ణమ్మ మృతి చెందారన్న విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం పట్టణంలోని సుకుమార్ రెడ్డి నివాసానికి చేరుకొని అన్నపూర్ణమ్మ భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి



నమస్తే హైదరాబాద్ : ,భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ కార్యాలయం లో పట్టణ శాఖ అధ్యక్షుడు మన్నేపల్లి వరప్రసాదరావు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం లో బ్రిటిష్ వారినీ గడగడ లాడించి గిరిజన ప్రజల హక్కుల కోసం పోరాడి, మాతృభూమి స్వేచ్ఛ కోసం తన ప్రాణాలను అర్పించిన యోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహ కన్వీనర్ జొన్నాదుల సురేషు పట్టణ శాఖ ఉపాధ్యక్షులు అమలనాధుని మాల్యాద్రి నాయుడు సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య తానికొండ కోటయ్య ఉన్నం భాస్కర రావు
నాగినేని ప్రసాద్ లీలా దంత వైద్యశాల వైద్యులు డా, తిరుమల రావు గొత్తుల హరిబాబు బంకా విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ రోశయ్య విగ్రహానికి ఆర్యవైశ్య ప్రతినిధులు నివాళి



నమస్తే హైదరాబాద్ : చీరాల: మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా చీరాల %వీ+జ% మార్కెట్ ఆవరణలో ఉన్న రోశయ్య విగ్రహానికి చీరాల ఆర్యవైశ్య సంఘం నాయకులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత కొణిజేటి రోశయ్య చీరాలకు మంచి అనుబంధం ఉందన్నారు. సీఎం గా పనిచేసిన కాలంలో చీరాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన గొప్ప నేత రోశయ్య గుర్తు చేశారు. ముక్యంగా చీరాలలో వస్త్ర వ్యాపారులకు, ఆర్యవైశ్య సోదరులకు కొణిజేటి రోశయ్య మార్గదర్శకుడిగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో మంచికంటి వెంకటేశ్వరరావు, గుంటూరు మాధవరావు, వేమల చంద్రశేఖర్, గుర్రం రాఘవరావు, తడవర్తి చంద్ర తదితరులు శుక్రవారం పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంలో జరిగే ముఖ్య నాయకుల సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు











నమస్తే హైదరాబాద్ : మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉత్తం పద్మావతి రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్బీ స్టేడియం లో జరిగే ముఖ్య నాయకుల సభకు చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైనారు.


సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం కేంద్రంలో చిలుకూరు గ్రామం నుండి బయలుదేరిన గౌరవ మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు మరియు ప్రధాన కార్యదర్శి హనుమంతరావు చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు సొందుమియా దేవాలయ చైర్మన్లు అచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మణికంఠ యూత్ అధ్యక్షులు రాకేష్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నరేష్ మరియు నాయకులు కార్యకర్తలు ఎల్బీ స్టేడియంలో జరిగే ప్రసంగాన్ని వీక్షించేందుకు బయలుదేరినారు. మరియు మన ప్రియతమ నాయకుడు ఏఐసిసి అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ముఖ్య కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడటం జరుగుతుందని చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు అన్నారు.

## డి వై ఎఫ్ ఐ నాయకుల ముందస్తు అరెస్టులు





నమస్తే హైదరాబాద్ :ి వై ఎఫ్ ఐ నాయకులు తలపెట్టిన చలో హాలో నిరుద్యోగి –సెక్రటేరియట్ ముట్టడిలో భాగంగా హుజూర్ నగర్ పట్టణ శుక్రవారం ఉదయం ముందస్తుగా డి వై ఎఫ్ ఐ నాయకులను అరెస్టు చేసి హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ డి వై ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చారు.అరెస్ట్ అయిన వారిలో డి వై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు,అధ్యక్షుడు ఇందిరాల నరేష్, కమిటీ సభ్యులు రామాల అనిల్, నక్కిన బోయిన శంకర్,గొబ్బి రాము, సాయి ఉన్నారు

## కూటమిపాలనకు నీరాజనం పడుతున్న పేద వర్గాలు గంగారావు



నమస్తే హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ అట్టహాసంగా చేపట్టిన తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమం గురించి బెల్లంకొండ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు బృందం స్పందించింది కూటమిపాలనకు పేద వర్గాలు నీరాజనం పడుతున్నారని గంగారావు తెలిపారు ఉచిత సిలిండర్లు, పెన్షన్లు, తల్లికి వందనం, త్వరలో ప్రవేశపెట్టబోతున్న ఉచిత బస్సు ప్రయాణం గురించి పేద ప్రజలకు కష్టాలు తీరని ఉన్నాయని తెలిపారు మునుముందు కూటమి ప్రభుత్వం మరెన్నో హామీలు నెరవేర్చబోతుందని గంగారావు తెలిపారు

## డాక్టర్ కంచర్ల రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురందేశ్వరి





నమస్తే హైదరాబాద్ :ు,ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, శాసనమండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కీర్తిశేషులు కంచర్ల రామయ్య (ఈనాడు రామయ్య) చిత్రపటానికి శుక్రవారం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. తమ కుటుంబానికి రామయ్య కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సినిమా




## రాముడి పాత్ర కోసం మొదట మన టాలీవుడ్ స్టార్ హీరోను అనుకున్నారా?

రామాయణం ఆధారంగా బాలీవుడ్ లో మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు తెరకెక్కుతోంది. రామాయణ్ పేరుతో వస్తోన్న ఈ సినిమాలో రణ్ బీర్ కపూర్ రాముడిగా కనిపించనున్నాడు. అలాగే సీతమ్మగా న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి నటిస్తోంది. ఇక రావణుడిగా రాకింగ్ స్టార్ యశ్ యాక్ట్ చేస్తున్నాడు. మొత్తం రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న ఈ మైథాలజీ మూవీకి దంగల్ ఫేమ్ నితీశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. సుమారు 1000 కోట్ల బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మాత నమిత్ మల్హోత్రా ఈ సినిమాను నిర్మించారు. ఆయనతో హీరో యష్ కూడా ఈ సినిమా నిర్మాణంలో పాలు పంచుకున్నాడు. ఇప్పటికే రామయాణ్ మొదటి భాగం షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తోంది. అందుకే ఇటీవల గ్లింప్స్ ను కూడా రిలీజ్ చేశారు. దీనికి సినీ అభిమానుల నుంచి ఊహించని రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా ఇందులో వీఎఫ్ఎక్స్ వర్క్స్ ఓ రేంజ్ లో ఉన్నాయని ప్రశంసలు లభిస్తున్నాయి. ఇక రణ్ బీర్ కపూర్ లుక్‌కు బాగుందంటూ కాంప్లిమెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే ఈ రామాయణ్ సినిమా గురించి ఒక ఆసక్తికర వార్త నెట్టింట బాగా వైరలవుతోంది. అదేంటంటే.. ఈ మూవీల రాముడి పాత్ర కోసం ముందుగా ఓ టాలీవుడ్ హీరోను అనుకున్నారట. అయితే డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో రణ్ బీర్ కపూర్ లైన్ లోకి వచ్చాడట. ఆ హీరో మరెవరో కాదట సూపర్ స్టార్ మహేష్ బాబు.రామయణంలో రాముడి పాత్ర కోసం నితీష్ తివారీ కూడా మొదట మహేష్ కావాలని పట్టుబట్టారట. రామాయణం కథ, రాముడి పాత్ర గురించి మహేష్ తో కూడా నితీష్ చర్చించారట. మహేష్ కూడా ఈ సినిమాపై బాగానే ఆసక్తి చూపించారట. కానీ అప్పటికే దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళితో ప్రాజెక్ట్ కు కమిటై పోవడంతో రామాయణం కోసం కాల్షీట్లు కేటాయించలేని పరిస్థితి తలెత్తిందట. దీంతో అయిష్టంగానే మహేష్ రామాయణ్ సినిమాను వదులుకున్నారట. అయితే ప్రస్తుతం ఇది రూమర్లు మాత్రమే. ఇందులో ఎంత నిజముందో చిత్ర బృందమే క్లారిటీ ఇవ్వాలి.



## ఆరోగ్య సిరి ఉసిరి.. వీళ్లకు మాత్రం వేరీ డేంజర్ గురూ..!

ఉసిరి ఎంతో ఆరోగ్యకరమైనది. అయినప్పటికీ కొన్ని సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకోవడం వల్ల ఇబ్బందులు రావొచ్చు. ఎసిడిటీ సమస్యలతో బాధపడుతున్న వారు ఉసిరిని తీసుకుంటే%% మరింత తీవ్రతరమవుతుంది. ఉసిరిలో అధిక మొత్తంలో టానిన్లు ఉంటాయి. ఇవి ప్రేగులపై ప్రభావాన్ని చూపుతాయి. కొన్నిసార్లు మలబద్ధకానికి దారితీస్తాయి. ఉసిరిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తాయి. కానీ ఎక్కువగా తీసుకుంటే, అది కడుపు సమస్యలు, విరేచనాలు, డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది.ఉసిరి మూత్రవిసర్జన లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది కొన్ని సందర్భాల్లో నిర్జలీకరణ, బరువు తగ్గడానికి కూడా దారితీస్తుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఉసిరి తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సర్జరీ చేయించుకోవాలని అనుకున్న వారు కనీసం 2 వారాల పాటు ఉసిరిని తినకూడదు. మధుమేహం ఉన్నవారు ఉసిరి తినాలనుకుంటే వైద్యులను సంప్రదించిన తర్వాతే తినాలి. టైప్-1, టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి ఉసిరి మంచిదని



భావించినప్పటికీ, రక్తంలో చక్కెర తక్కువగా ఉన్నవారికి మంచిది కాదు.

## ఉదయాన్నే ఖాళీకడుపుతో మునగాకు నీరు తాగితే.



మునగాకు దాని సూక్ష్మపోషకాల కారణంగా ఆహారంగా, ఔషధంగా రెండు రకాలుగా పురాతన కాలం నుండి వినియోగంలో ఉంటూ వస్తోంది. పరగడుపున తీసుకుంటే శరీరంలోని వివిధ వ్యాధులు, పోషక లోపాలను తొలగించడానికి మునగాకు నీరు ఉపయోగపడుతుంది. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.మునగాకులో అవసరమైన విటమిన్లు (ఎ, సి, ఇ), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, ఇనుము) యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. నొప్పి నివారణదీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి. ఇది ఎముక సాంద్రత మరియు బోలు ఎముకల వ్యాధి నివారణకు ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది.మెటబాలిజం బూస్ట్, బరువు తగ్గడంమునగాకు నీరు జీవక్రియను మెరుగుపరుస్తుంది. తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ ను నియంత్రిస్తుందిఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది, డయాబెటిక్ రోగులకు మరియు ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. నిర్విషీకరణ, ఎనర్జీ బూస్ట్నేచురల్ డిటాక్సిఫైయింగ్ గుణాలు కాలేయం, మూత్రపిండాల పనితీరుకు సహాయపడతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శక్తి స్థాయిలను పెంచుతాయి. చర్మ ఆరోగ్యం, రక్తహీనత చికిత్సవిటమిన్ ఇ, ఇనుము సమృద్ధిగా ఉన్న మునగాకు ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. మొటిమలను తగ్గిస్తుంది. జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఐరన్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా రక్తహీనత చికిత్సకు సహాయపడుతుంది.

## టమాటా తింటే జీవితంలో క్యాన్సర్ రాదట..! మీరు తింటున్నారా..

టమోటా.. ఈ పేరు వినని వారు దాదాపు ఉండరు. టమోటా సోలనేసి కుటుంబానికి చెందిన కూరగాయ మొక్క. ప్రతి భారతీయ ఇంట్లో ఈ కూరగాయ లేకుండా వంట సాధ్యం కాదు. దీనిని ప్రతి వంటకంలో ఉపయోగిస్తారు. టమాటా వంటకాల రుచిని పెంచుతుంది. అంతే కాదు ఇది ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. కాబట్టి టమాటా క్రమం తప్పకుండా తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఇక్కడ తెలుసుకుందాం..టమోటాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే

టమోటాలలో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు గుండెకు హాని కలిగించే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. టమోటాలలో ఉండే పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

కంటి ఆరోగ్యానికి

టమోటాలలో విటమిన్ ఎ తో పాటు లుటిన్, బీటా-కెరోటిన్, జియాక్సంతిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కంటి చూపును మెరుగుపరుస్తాయి. వయస్సు సంబంధిత మాక్యులర్ క్షీణత నుంచి రక్షించడంలో సహాయపడతాయి. డిజిటల్ పరికరాలు విడుదల చేసే నీలి కాంతి నుంచి కళ్ళను రక్షించడంలో కూడా ఇవి సహాయపడతాయి.క్యాన్సర్ నివారణ

టమోటాలలో లభించే లైకోపీన్ క్యాన్సర్ నివారణకు కూడా సహాయపడుతుంది. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్రోస్టేట్, ఊపిరితిత్తులు, కడుపు, కొలొరెక్టల్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది ప్రభావవంతంగా పనిచేస్తుందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి.

చర్మానికి మేలు

టమోటాలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితోపాటు వీటిల్లోని



లైకోపీన్ చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ రెండు అంశాలు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఫలితంగా ఆరోగ్యకరమైన చర్మం మీసొంతం అవుతుంది. అంతే కాదు, సూర్యకాంతి వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని రక్షించడంలో, చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి.

ఇతర ప్రయోజనాలు ఇవి..

టమోటాలలో విటమిన్ సి తో పాటు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. టమోటాలలో విటమిన్ కె, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి, శరీరానికి తక్షణ శక్తిని అందించడానికి సహాయపడతాయి. ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అంతే కాదు టమోటాలలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఫలితంగా ఇది అతిగా తినడం ధోరణిని తగ్గిస్తుంది.

## రోజూ పొద్దున్నే ఇలా తీసుకున్నారంటే రోగాలు పరార్..!

మన భారతీయ మసాలా రుచులను సుసంపన్నం చేస్తున్న సుగంధ ద్రవ్యం దాల్చిన చెక్క. ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ దాల్చిన చెక్కను వాడుతున్నారు. దాల్చిన చెక్కలోని ఔషధ గుణాలు అనేక రోగాలకు చెక్ పెడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ వ్యాధిగ్రస్థులకు బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను అదుపులో ఉంచే గొప్ప గుణం ఉందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మధుమేహం నియంత్రణలో దాల్చిన చెక్క ఉపయోగం అంతాఇంతాకాదు. దాల్చిన చెక్కలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్ కె, యాంటీ బాక్టీరియల్-యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు సమృద్ధిగా ఉన్నాయి. దాల్చన చెక్కతో తయారు చేసిన నీటిని తీసుకోవటం వల్ల ఈ లాభాలు రెట్టింపు అవుతాయని నిపుణులు చెబుతున్నారు.దాల్చిన చెక్క నీటిలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఈ నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. దాల్చిన చెక్కలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పేగులను ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. దీని వినియోగం కడుపులో గ్యాస్, అజీర్ణం, ఉబ్బరం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే జీర్ణ వ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. దాల్చిన చెక్క నీటిలో ఉండే



పాలీఫెనాల్స్, ఇతర యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీని వినియోగం జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. దాల్చిన చెక్కలో థర్మోజెనిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీర వేడిని పెంచడం ద్వారా కొవ్వును కాల్చడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..